**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.01-01-2018.**

## న్యూయర్ సందర్భంగా విజయవాడ ట్రాఫిక్ పోలీస్ నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 60 మందిపై కేసులు నమోదు

ది.31.12.2017వ తేదిన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్-2, శ్రీ క్రాంతీ రాణా టాటా ఐ.పి.ఎస్ గారి ఆద్వర్యంలో న్యూయర్ సందర్భంగా ఎటువంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా విజయవాడ నగరంలోని వివిధ కూడళ్ళనందు ట్రాఫిక్ పోలీసు అధికారులు రాత్రి 09.00 గంటల నుండి అర్ధరాత్రి 03.00 గంటల వరకు ట్రాఫిక్ అధికారులు మరియు ట్రాఫిక్ సిబ్బందితో వాహనదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరంలోని వివిధ ప్రాంతాలైన 1) ప్రకాశం బ్యారేజ్, 2) గద్దబోమ్మ సెంటర్, 3) సితారా సెంటర్, 4) పి.సి.ఆర్ జంక్షన్, 5) ఆర్.టి.ఏ జంక్షన్, 6) వారధి జంక్షన్, 7) పి.వి.పి జంక్షన్, 8) డి.వి.మేనార్ జంక్షన్, 9) బెంజ్ సర్కిల్, 10) ఎన్.టి.ఆర్ సర్కిల్, 11) రామవరప్పాడు రింగ్, 12) ఎనికేపాడు 100 రోడ్డు, 13) ఫుడ్ జంక్షన్, 14) సీతన్నపేట గేటు మరియు 15) పైపులరోడ్డు డాబా కొట్లు వద్ద రాత్రి 09.00 గంటల నుండి అర్ధరాత్రి 03.00 గంటలవరకు ట్రాఫిక్ సిబ్బందితో వాహనదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న కార్లు-2, ఆటోలు-2, మోటారు సైకిళ్ళు-56 **మొత్తం.60** వాహనాలను సీజ్‌చేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎ.డి.సి.పి శ్రీ టి.వి.నాగరాజు గారు, ట్రాఫిక్ ఏ.సి.పిలు మరియు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గోన్నారు.

-- xx --